క్లుప్తంగా

సీజేఐపై దాడిని ఖండిస్తున్నాం



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

సుల్తానాబాద్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు విధులను మంగళవారం న్యాయవాదులు బహిష్కరించారు. పలువురు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దుశ్చర్యను నిరసిస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించామని తెలిపారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మిరాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, ఆలూరి శ్రీనివాసరావు, ఓడ్నాల రవీందర్, జోగుల రమేశ్, ఆవుల శివకృష్ణ, శ్యామ్, యుగంధర్, స్నేహ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాసుపత్రి, మాతాశిశు కేంద్రంలో జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని మంగళవారం ఆయన అభినందించారు. జిల్లాలో గతంలో సగటున 147 డెలివరీలు జరగగా, గత నెలలో 250 డెలివరీలు చేశారని పేర్కొన్నారు. అన్నిరకాల వైద్యసేవలు మెరుగ్గా అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని అభినందించారు. డీసీహెచ్ఎస్ శ్రీధర్, డీఎంహెచ్‌వో వాణిశ్రీ ఉన్నారు.

స్వచ్ఛందంగా చెట్లకొమ్మల తొలగింపు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని దాసరిపల్లెకు వెళ్లే దారికి ఇరువైపులా భారీగా పెరిగిన చెట్లను దాసరిపల్లెకు చెందిన బోగె రమేశ్ ఆధ్వర్యంలో పల్లెకు చెందిన పలువురు మంగళవారం స్వచ్ఛందంగా తొలగించారు. దారి ఇరువైపులా పెరిగిన చెట్లతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు గ్రామపంచాయతీ సిబ్బందికి తెలిపినా తొలగించలేదు. దీంతో స్వచ్ఛందంగా చెట్లను తొలగించామని వారు తెలిపారు. దాసరి రఘుపతి, శ్రీధర్, వెంకటేశ్, బండెల రాజయ్య పాల్గొన్నారు.

32వసారి రక్తదానం



సుల్తానాబాద్‌రూరల్: కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్‌కు ఓ నెగటివ్ రక్తం అవసరం ఉంది. విషయం తెలుసుకున్న మండలంలోని ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన మద్ది సాయికిషోర్‌గౌడ్ మంగళవారం రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఇప్పటివరకు 32వ సార్లు రక్తదానం చేసినట్లు అతను తెలిపారు.

మండల కేంద్రానికి చేరిన బ్యాలెట్ బాక్సులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి మంగళవారం బ్యాలెట్ బాక్సులు చేరాయి. జిల్లా కేంద్రం నుంచి వాహనం ద్వారా జిల్లా అధికారులు పంపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సులు మరమ్మతు చేసేలా ఉంచినట్లు ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు తెలిపారు. ఎంపీవో సమ్మిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సాదిక్ పాషా, సిబ్బంది ఉన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

రామగిరి: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం మండల అధ్యక్షుడు కొండ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ మండల స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, సీనియర్ నాయకులు మట్ట శంకర్, పొన్నం సదానందం, పిండి సదానందం, తొట్ల రాజు, రోడ్డ వరలక్ష్మి, మద్దూరి సాగర్, నాంసాని మహేశ్, పిడుగు రాజు, కొత్త కమలాకర్, బత్తిని శివకుమార్, శివ, సందీప్, అరుణ్ పాల్గొన్నారు.

రూ.80వేల నగదు పట్టివేత

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో ఆరె మల్లారెడ్డి అనే వ్యక్తి నుంచి రూ.80వేల నగదు మంగళవారం పోలీసులు స్వాధీనం చేసకున్నారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానం రావడంతో స్కూటీ డిక్కీలో వెతకగా నగదు లభ్యమైందని ఎస్సై వెంకటేశ్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆధారాలు లేకుండా నగదు కలిగి ఉన్న కారణంగా నగదు స్వాధీనం చేసుకుని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అయిన కలెక్టర్‌కు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిర్మించారు.. నీటి కనెక్షన్ మరిచారు

- నీటి సౌకర్యం లేక దుర్గంధం వెదజల్లుతున్న మరుగుదొడ్లు
- ఇబ్బంది పడుతున్న వ్యాపారస్తులు
- పట్టించుకోని నగరపాలక అధికారులు



గౌతమినగర్‌లో నీటి సౌకర్యం లేని మరుగుదొడ్లు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ గౌతమినగర్ వారసంతలో మూత్రశాలలు లేక వ్యాపారస్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బంది పడాల్సి వస్తోంది. 'సాక్షి'లో ఒకటికి రెండుకు పోయేదెలా అనే కథనం ప్రచురించడంతో గత కమిషనర్ మార్కెట్ ఆనుకొని ఉన్న బస్టాండ్‌లో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించారు. దీంతో వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. బస్టాండ్‌లో నిర్మించిన మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించకపోవడంతో కూరగాయలు విక్రయించే మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అవస్థలు పడుతున్నారు. మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేకపోవడంతో వాటిని ఉపయోగించడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీనిపై రామగుండం నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

నీటి సౌకర్యం కల్పించాలి



గౌతమినగర్ వారసంతలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో కూరగాయల వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారం జరిగే సమయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి సౌకర్యం లేకపోవడంతో మహిళా వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి మార్కెట్‌లో నిర్మించిన మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలి.

– పిడుగు రాజమల్లు, కూరగాయల వ్యాపారి

రోడ్లపై మూత్ర విసర్జన



గౌతమినగర్ వారసంతలో మరుగుదొడ్లు నిర్మించిన నగరపాలక సంస్థ అందులో నీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో సంతలో కూరగాయలు విక్రయించే వ్యాపారాలు రోడ్డుపైనే మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో శాంతినగర్ నుంచి సంతకు వెళ్లే రోడ్డు దుర్గంధం వెదజల్లడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

– నల్లాల ప్రణీత్, శాంతినగర్ సొసైటీ అధ్యక్షుడు

నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలి



మంత్రులతో ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు: ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం ఎమ్మెల్యే విజయరమణారావు స్వగ్రామం శివుపల్లికి చేరుకున్నారు. ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం, స్థానిక ఎన్నికలు తదితర అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే చర్చించారు. తన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులను ఎమ్మెల్యే కోరారు. వారు సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

సుల్తానాబాద్ మండలం రామునిపల్లి శ్రీసీతారామచంద్రస్వామి, పెద్దపల్లి మండలం పెద్దకల్వల శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే విజయరమణారావును ఆయన స్వగ్రామం శివపల్లిలో ఆలయ కమిటీలు మంగళవారం సన్మానించాయి.

రాజాపూర్‌లో అధికారుల పర్యటన



గ్రామస్తులతో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు

రామగిరి: మండలంలోని రాజాపూర్‌లో మంగళవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శ్రీరాములు, తహసీల్దార్ సుమన్, ఆర్జీ–3 ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, అర్ఐ రవిశంకర్, సర్వేయర్ రాధిక సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం సర్వే నంబర్ 206లో ఉన్న 88.20 ఎకరాల భూములను స్వాధీనం చేసుకునేందుకు అవార్డు పాస్ చేసింది. అయితే ఆ భూముల్లో నివాసముంటున్న 64 కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండా, కేవలం భూములకే పరిహారం చెల్లిస్తామని యాజమాన్యం నిర్ణయించడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లకు కూడా తగిన పరిహారం ఇవ్వాలని గ్రామస్తులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా.. సింగరేణి అధికారులు పరిహారం ఇవ్వలేమని తేల్చిచెప్పారు. ఈక్రమంలో రాజాపూర్ గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేయగా కోర్టు సింగరేణి యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు గ్రామంలోని సర్వే నంబర్లోని భూములు, గృహాలు అక్కడ నివాసముంటున్న కుటుంబాల వివరాలు సేకరించారు. కోర్టు విచారణ, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సింగరేణి ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టొద్దని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

• ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

కమాన్‌పూర్: ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తాటిపెల్లి శ్రీనివాస్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా తడుపునూరి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి కల్యాణ మండపంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘ సమావేశం నిర్వహించగా నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా మాజీ అధ్యక్షుడు కోలేటి రమేశ్, లింగమూర్తి పాల్గొన్నారు.

• తల్లిని చంపుతానని బెదిరించిన కొడుక్కి జైలుశిక్ష

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామారావుపల్లికి చెందిన సందవేన రమేశ్ అనే వ్యక్తికి 3నెలల 16రోజుల జైలుశిక్ష విధిస్తూ గోదావరిఖని మేజిస్ట్రేట్, సెకండ్ అడిషనల్ జెఎఫ్‌సీఎం వెంకటేష్ దురువ మంగళవారం తీర్పు వెలువరించారు. బసంత్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేశ్ గతేడాది డిసెంబర్‌లో కుటుంబ కలహాల నేపథ్యంలో అతని తండ్రి సందవేన శంకర్‌ను హత్య చేశాడు. ఈకేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై ఇంటికి తిరిగి వచ్చిన అతను తనపై కేసు పెట్టిన తల్లి గట్టమ్మను చంపుతానని బెదిరించాడు. కాగా జూన్‌లో గట్టమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై స్వామి కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. ప్రస్తుతం చార్జిషీట్ ఫైల్ చేసిన నేపథ్యంలో కోర్టు సాక్ష్యులను విచారణ చేశారు. నేరం రుజువుకావడంతో కోర్టు జైలుశిక్ష విధించింది.

• బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

ముత్తారం: త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కోరారు. ముత్తారంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలకు పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్యపటేల్, అద్దె చంద్రమౌళి, మండల మాజీ సర్పంచ్ కన్వీనర్ నూనె కుమార్, నాయకులు చల్ల సమ్మయ్య, పప్పు చంద్రమౌళి, బాలమల్లు, శ్రీనివాస్, సుదాడి రవీందర్‌రావు పాల్గొన్నారు.

• మోసపూరిత గ్యారంటీ కార్డుల పంపిణీ

కమాన్‌పూర్: ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గుండారం, పేంచికల్‌పేట, జూలపల్లి, కమాన్‌పూర్‌లో మోసపూరిత గ్యారంటీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ తెలిపారు. మాజీ ఎంపీపీ రాసకొండ లక్ష్మి, ఆకుల గట్టయ్య, బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మిమల్లు, సాయికుమార్, పల్లె నారాయణ, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, బాలకృష్ణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

• స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

ఓదెల: రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగల శ్రీనివాస్ అన్నారు. ఓదెలలో మంగళవారం బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది. మండలంలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను అధిక సంఖ్యలో విజయం సాధించి బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు.

• పౌర్ణమి సందర్భంగా చంద్రబింబ దర్శనం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో కోజాగర పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి 12 గంటలకు (పాలు)పాయసంలో భక్తులు చంద్రబింబ దర్శనం చేసుకున్నారు. మంగళవారం పలు ఆలయాల్లో రుద్రాభిషేకం నిర్వహించారు.

• మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

ధర్మారం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్న ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ధర్మారం కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

• శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

ముత్తారం: ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ముత్తారం ఎస్సై రవికుమార్ అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల నిర్వహణపై మండలంలోని పోతారంలో స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

• బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

కమాన్‌పూర్: స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీసీ సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

• గణపతి మండపంలో ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ మహాగణపతి మండపంలో సోమవారం అర్ధరాత్రి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవుపాలలో చంద్రుని చూసి ఆ పాలను ప్రసాదంగా స్వీకరించారు.

ఆలయానికి వెండి కిరీటం బహూకరణ



వెండి కిరీటం అందిస్తున్న శంకర్

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల శంభులింగేశ్వరస్వామి ఆలయంలో గల అభయాంజనేయస్వామి విగ్రహానికి రూ.లక్ష విలువగల వెండి కిరీటం, పంచలోహాలను ఐఎన్టీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నీరటి శంకర్ మంగళవారం బహూకరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి అభిషేకం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్యగౌడ్, శంభులింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్‌రావు, డైరెక్టర్లు కసుకుంట్ల ప్రమీల, పెగడ శ్యామ్, పిట్టల రమేశ్, జూలూరి శ్రీనివాస్, చొప్పరి సుమన్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ ఉన్నారు.

భగీరథ కార్మికుల ఆందోళన విరమణ

రామగుండం: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు ఈనెల ఒకటో తేదీ నుంచి విధులు బహిష్కరించి ఆందోళన బాట పట్టారు. సీఐటీయూ ప్రతినిధులు కాంట్రాక్టర్‌తో జరిపిన చర్చలు సఫలం కావడంతో మంగళవారం నుంచి విధుల్లో చేరారు. కార్మికులకు సంఘీభావం ప్రకటించి చర్చలు జరిపిన సీఐటీయూ ప్రతినిధులు ఎం.రామాచారి, అడారి నర్సింగరావు, వెంకటేశ్, నరేశ్, ఉదయ్, నగేష్, శంకర్, తిరుపతి ఉన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.40లక్షలు మంజూరు చేయించడంపై గ్రామ మాజీ సర్పంచ్ కారెంగుల రమేశ్, ఉపసర్పంచ్ అర్కుటి సంతోష్, మాజీ ఎంపీటీసీ ఉప్పు కొమురయ్య హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ కరాటే పోటీల్లో ట్రినిటి విద్యార్థుల ప్రతిభ



అభినందిస్తున్న విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపారు. హైదరాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న విద్యార్థి మల్లేపల్లి మంజునాథ్‌ను విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశ్, హెచ్‌వోడీ స్వాతి ఉన్నారు.



రంగుల సింగిడి

ఓదెల: మండలంలోని గూడెంలో ఇంద్రధనుస్సు ఏర్పడడతో గ్రామస్తులు మురిసిపోయారు. మంగళవారం గ్రామంలో పంటపొలాల అంచున రంగుల సింగిడి రావటంతో గ్రామస్తులు ఆనందంగా తిలకించారు.



పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన పాలకుర్తి మండల విద్యావనరుల కేంద్రం (ఎంఈవో కార్యాలయం) భవనాన్ని ఆనుకుని భారీ వేప చెట్టు కొమ్మలు ఉన్నాయి. సదరు కొమ్మలు గాలికి ఊగుతూ భవనం పిల్లర్‌ను ఆనుకుని ఉంది. ఒకవేళ కొమ్మ విరిగిపడితే భవనం ధ్వంసమయ్యే ప్రమాదముంది. అధికారులు దృష్టిసారించి ఎలాంటి ప్రమాదం జరగకముందే కొమ్మను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

వాల్మీకి అందరికీ ఆదర్శనీయం



రామగిరి: నివాళి అర్పిస్తున్న జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు



గోదావరిఖని: పూలమాల వేస్తున్న జీఎం లలిత్‌కుమార్



గోదావరిఖని: పూలమాల వేస్తున్న జీఎం బండి వెంకటయ్య

రామగిరి: వేటగాడైన వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయమని రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్లు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఎస్‌వోటూ జీఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, విభాగాధిపతులు బి.సుదర్శనం, పి.రాజారెడ్డి, సి.జె.సురేఖ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆర్జీ–1లో..

గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. జీఎం లలిత్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అధికారులు ఎస్‌వోటూ జీఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, మోహన్‌రావు సీనియర్ పీవోలు హన్మంతరావు, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్జీ–2లో..

గోదావరిఖని: ఆర్జీ–2లో ఏరియా జీఎం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. జీఎం బండి వెంకటయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పర్సనల్ డీజీఎం అరవిందరావు, తదితరులు పాల్గొన్నారు.



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న బల్దియా కమిషనర్



ధర్మారం: వేడుకల్లో వాల్మీకిబోయ కమిటీ సభ్యులు

వాల్మీకి మహర్షి జయంతి

పెద్దపల్లిరూరల్/కోల్‌సిటీ/ధర్మారం/జూలపల్లి/సుల్తానాబాద్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వాల్మీకి బోయ కులసంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

ఆర్జీ–2 ఏరియాలో క్వార్టర్ల కౌన్సెలింగ్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 ఏరియాలో మంగళవారం క్వార్టర్ల కౌన్సెలింగ్ సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు. క్వార్టర్ల కోసం 149మంది దరఖాస్తు చేసుకోగా 74మంది హాజరయ్యారు. వీరిలో 53 మందికి సీనియారిటీ ప్రకారం క్వార్టర్లు కేటాయించారు. కౌన్సెలింగ్‌లో డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఏరియా రక్షణ అధికారి సంతోష్‌కుమార్, ఎస్టేట్ అధికారి సునీత, డీవైపీఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

సిమెంట్ స్లీపర్ పాయింట్ కోసం రైల్వేలైన్

ఓదెల: మండలంలోని కొలనూర్ రైల్వేస్టేషన్ సమీపంలో సిమెంట్ స్లీపర్ పాయింట్ కోసం రైల్వేలైన్ సిద్ధం చేశారు. కాజీపేట నుంచి బెల్లంపల్లి వరకు మూడో రైల్వేలైన్ పూర్తయింది. ఆ తర్వాత పట్టాల ఆధునికీకరణ కోసం సిమెంట్ స్లీపర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇందుకు అవసరమైన స్లీపర్ పాయింట్లు ప్రస్తుతం కాజీపేట, హసన్‌పర్తి, జమ్మికుంటలోనే ఉన్నాయి. కొత్తగా కొలనూర్‌లో ఏర్పాటు చేశారు. హసన్‌పర్తి, కాజీపేటలో తయారు చేసిన సిమెంట్ స్లీపర్లను కొలనూర్‌కు తీసుకొచ్చి డంపు చేస్తారు. ఆ తర్వాత బెల్లంపల్లి వరకు వీటిని ట్రాక్ కింద ఏర్పాటు చేస్తామని అధికారులు వివరించారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సేవలు

గోదావరిఖని: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పిస్తూ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. దీనికోసం కాంట్రాక్టర్ల నుంచి డాక్యుమెంట్లు పంపాలని సూచించింది.

క్రీడల్లో గెలుపోటములు సహజం

రామగిరి: క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఎస్‌వోటూ జీఎం ఎం.రామ్మోహన్ అన్నారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సెంటినరికాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఓసీపీ–1, 2, ఏపీఏ క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ఏటా వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తోందన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కే.వీ.ఎస్.రెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, పర్సనల్ విభాగ అధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, జవ్వాజి అంజయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.